తెలుగు దిన పత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
నిజం..నిర్భయంగా

గ్రేటర్ -హైదరాబాద్
గురువారం 08, జనవరి 2026

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహణ
- పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలి...
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



3లో..

## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు..



2లో..

## దుండిగల్ తండా డంపింగ్ యార్డ్‌లో వ్యాపించిన మంటలు

- చెత్తకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- నల్లని పొగతో నిండిపోయిన పరిసర ప్రాంతాలు
- తీవ్ర ఇబ్బందులు పడ్డ పిల్లలు, వృద్ధులు
- పొగ వ్యాప్తితో రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం
- తరచూ జరుగుతున్న ఘటనలపై చర్యలు తీసుకోని అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానికులు

"డంపింగ్ యార్డులో విషపూరిత వ్యర్థాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వ్యాపించిన దట్టమైన పొగలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు స్థానికులు. దుండిగల్ సర్కిల్ తండా పరిసర ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో బుధవారం ఒకసారిగా చెలరేగిన మంటలు స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. చెత్తలో గుర్తుతెలియని వ్యక్తి మంట పెట్టి పారిపోవడంతో, పరిసర ప్రాంతాలన్నీ దట్టమైన నల్లని పొగతో నిండిపోయాయి."




## రాజకీయ అండతో హైవే కబ్జా?

### అక్రమ లిక్కర్ షాప్ ఏర్పాటు


- అక్రమాలకు అధికారుల మౌనసహకారం
- ఫిర్యాదులపై స్పందించని గాజులరామారం డిసి మల్లయ్య ? మౌనసహకారమేనా?
- అక్రమ షాప్ ముందు కారు ఆపగానే వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టి ప్రమాదం
- ఇది యాదృచ్ఛిక ఘటన కాదు? అధికారుల నేరపూరిత నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఫలితం
- 7 రోజుల్లో చర్యలు లేకపోతే జోనల్ కమిషనర్ కార్యాలయం ముట్టడి హెచ్చరిక
- జిహెచ్ఎంసి గాజులరామారం డీసీ పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆకులసతీష్

ప్రజల భద్రతను కాపాడాల్సిన అధికారులు కళ్లుమూసుకుని కూర్చుంటే, రాజకీయ అండతో అక్రమాలు ఎలా ప్రాణాంతకంగా మారతాయో దుండిగల్ - మియాపూర్ ప్రధాన రహదారిలో బుధవారం చోటు చేసుకున్న తాజా ఘటన స్పష్టంగా తెలియజేస్తుంది. గాజులరామారం ఆర్ కె ఆక్సిజన్ హోమ్స్ సమీపంలో రాజకీయ అండతో 12 మీటర్ల నేషనల్ హైవేను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన లిక్కర్ షాప్ ఒక సాధారణ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అక్రమణ దారులకు దాసోహమైన అధికార యంత్రాంగం ప్రజల ప్రాణాలతో ఆడుతున్న చెలగాటం అని ఆరోపిస్తున్నారు బీజేపీ నేత ఆకుల సతీష్.

2లో

## పోలీస్ శాఖలో భారీ బదిలీలు..

కొత్త జోన్లకు ఐపిఎస్ అధికారుల నియామకం




4లో




## సంక్రాంతి పండుగకు 6431 ప్రత్యేక బస్సులు

సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

మిగతా.. 4లో

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం







తండా పరిసర ప్రాంతాల్లో ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెలరేగిన మంటలు

# దుండిగల్ తండా డంపింగ్ యార్డ్‌లో వ్యాపించిన మంటలు

- చెత్తకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- నల్లని పొగతో నిండిపోయిన పరిసర ప్రాంతాలు
- తీవ్ర ఇబ్బందులు పడ్డ పిల్లలు, వృద్ధులు
- పొగ వ్యాప్తితో రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం
- తరచూ జరుగుతున్న ఘటనలపై చర్యలు తీసుకోని అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానికులు

**అక్షరగళం, దుండిగల్:**

డంపింగ్ యార్డులో విషపూరిత వ్యర్థాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వ్యాపించిన దట్టమైన పొగలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు స్థానికులు. దుండిగల్ సర్కిల్ తండా పరిసర ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో బుధవారం ఒకసారిగా చెలరేగిన మంటలు స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. చెత్తలో గుర్తుతెలియని వ్యక్తి మంట పెట్టి పారిపోవడంతో, పరిసర ప్రాంతాలన్నీ దట్టమైన నల్లని పొగతో నిండిపోయాయి. చెత్తలో మంటలు చెలరేగడంతో నల్లని పొగ భారీగా వ్యాపించింది. దీంతో తండా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడిన పొగ కారణంగా శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారనీ, ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.

పొగ వ్యాప్తి కారణంగా సమీప రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దూరం నుంచి కూడా డంపింగ్ యార్డ్ వద్ద దట్టమైన పొగ కనిపించడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు. చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా ఉండటంతో మంటలు మరింతగా వ్యాపించాయని అధికారులు తెలిపారు.

### అధికారుల తీరుపై ఆగ్రహం

డంపింగ్ యార్డ్‌లో ఇలాంటి ఘటనలు ఇది తొలిసారి కాదని, తరచూ మంటలు చెలరేగుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. నివాస ప్రాంతాలకు అతి సమీపంలోనే డంపింగ్ యార్డ్ ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను తరలించాలనీ, చెత్త నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అక్కడివారు.



## రాజకీయ అండతో హైవే కబ్జా?

# అక్రమ లిక్కర్ షాప్ ఏర్పాటు

- అక్రమాలకు అధికారుల మౌనసహకారం
- ఫిర్యాదులపై స్పందించని గాజులరామారం డిసి మల్లయ్య ? మౌనసహకారమేనా?
- అక్రమ షాప్ ముందు కారు ఆపగానే వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టి ప్రమాదం
- ఇది యాదృచ్ఛిక ఘటన కాదు? అధికారుల నేరపూరిత నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఫలితం
- 7 రోజుల్లో చర్యలు లేకపోతే జోనల్ కమిషనర్ కార్యాలయ ముట్టడి హెచ్చరిక
- జిహెచ్ఎంసి గాజులరామారం డీసీపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆకులసతీష్

**అక్షరగళం, గాజులరామారం:**

ప్రజల భద్రతను కాపాడాల్సిన అధికారులు కళ్లుమూసుకుని కూర్చుంటే, రాజకీయ అండతో అక్రమాలు ఎలా ప్రాణాంతకంగా మారతాయో దుండిగల్ – మియాపూర్ ప్రధాన రహదారిలో బుధవారం చోటు చేసుకున్న తాజా ఘటన స్పష్టంగా తెలియజేస్తుంది. గాజులరామారం ఆర్ కె ఆక్సిజన్ హోమ్స్ సమీపంలో రాజకీయ అండతో 12 మీటర్ల నేషనల్ హైవేను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన లిక్కర్ షాప్ ఒక సాధారణ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, ఆక్రమణ దారులకు దాసోహమైన అధికార యంత్రాంగం ప్రజల ప్రాణాలతో ఆడుతున్న చెలగాటం అని ఆరోపిస్తున్నారు బీజేపీ నేత ఆకుల సతీష్.

నిబంధనలకు విరుద్ధంగా.. అనుమతులు లేకుండా దుండిగల్ హైవేపై నిబంధనలకు విరుద్ధంగా




ప్రధాన రహదారిలో అక్రమంగా నిర్మించిన వైన్స్ దుకాణం వద్ద నిలిపిన కారును ఢీకొట్టడంతో ధ్వంసమైన దృశ్యం

అక్రమంగా ఏర్పాటు చేసిన లిక్కర్ షాప్ కారణంగా తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణంలో నిర్వహిస్తున్న వైన్ షాప్ వద్ద నిలిపిన కారు లోంచి షాప్‌కు వెళ్లే సమయంలో వెనుక నుంచి వచ్చిన డీసీఎం వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరుకోకపోయినా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు అనేకం చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




అక్రమ వైన్స్ దుకాణం నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ గతంలో గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేస్తున్న దృశ్యం.

### ఫిర్యాది ఇచ్చిన పట్టించుకోని డిసి


ఇక ఈ అక్రమ నిర్మాణంపై ముందుగానే పలుమార్లు ఫిర్యాదులు చేసినా, గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య పూర్తిగా మౌనసహకారం అందించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది కేవలం అధికార నిర్లక్ష్యం కాకుండా నేరపూరిత నిర్లక్ష్యం కిందకు వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. "రేపు ఇదే ప్రాంతంలో ఒక కుటుంబం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరిది?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకుని గాజుల రామారం డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, రాజకీయాల్లో అక్రమంగా నిర్మించిన వారు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు.

### జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

అక్రమ లిక్కర్ షాప్‌ను వెంటనే కూల్చి వేయడంతో పాటుగా, డిప్యూటీ కమిషనర్ మల్లయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నారు స్థానికులు. అదేవిధంగా సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, హైవే ఆక్రమణపై పూర్తి స్థాయి విజిలెన్స్ విచారణ జరగాలి కోరుతున్నారు ఫిర్యాదుదారులు. వారం రోజుల్లో చర్యలు లేకపోతే జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. ఇది రాజకీయ స్టంట్ కాదు అని, ఇది ప్రజల ప్రాణాల కోసం ఇచ్చే చివరి హెచ్చరిక! అని పేర్కొన్నారు.

అక్షరగళం



వడ్డేపల్లి రాజేశ్వర్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

# వడ్డేపల్లి రాజేశ్వర రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**అక్షరగళం,కూకట్‌పల్లి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్, మూసాపేట్, బాలానగర్, మోతి నగర్, ప్రశాంత్ నగర్, బాలాజీ నగర్, బేగంపేట్ కేపిహెచ్‌బి తదితర డివిజన్‌లకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను కలవడానికి వచ్చిన ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభప్రదంగా ఉండాలని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మనమందరం సమిష్టిగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో బిజెపి సిద్ధాంతాలు, విధానాలను మరింత బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈరోజు ఇక్కడ విచ్చేసినటువంటి నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుతూ, 2026 సంవత్సరాన్ని బిజెపికి విజయ సంవత్సరంగా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాజేశ్వరరావు గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా నాయకులు, బిజెపి వివిధ మోర్చల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**అక్షరగళం,కూకట్‌పల్లి:** సంక్రాంతి సంబరాలు సందర్భంగా బుధవారం కెపిహెచ్ బి కాలనీ రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ ప్రొప్రైటర్ శ్రీ జి.ఎల్.ఎన్ రెడ్డి , నితీష్ కన్స్ట్రక్షన్ ప్రొప్రైటర్ శ్రీ టి.సిహెచ్ గాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ మౌనికా రెడ్డి...

రెడ్డి ల సౌజన్యంతో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 101 మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గులు వేసిన మహిళలకు నగదు బహుమతులు ఇవ్వటం జరిగింది. విజేతలకు1వ బహుమతి రూ.5,000, 2వ బహుమతి రూ.4,000, 3వ బహుమతి రూ.3,000, 4వ బహుమతి రూ.2,000, 5వ బహుమతి రూ. 1,000 రూపాయల చొప్పున నగదు బహుమతులు ఇవ్వడం జరిగినది. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి కెపిహెచ్బి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి మౌనిక రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. న్యాయ నిర్ణయితలుగా సర్దార్ పటేల్ నగర్ కేకేఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేత పాతూరి మరియు కెపిహెచ్బి రవీంద్ర భారతి స్కూల్ డీన్ శిరీష మండవ వ్యవహరించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు, ఉపాధ్యక్షులు ఉప్పల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, ట్రెజరర్ జాలారి శివ నారాయణ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, ఒల రమణారెడ్డి, రమ్య గ్రౌండ్ మిత్రబృందం సభ్యులు, అయినంపూడి శివ సత్యనారాయణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, అకనంబట్టు కుమార్ రెడ్డి, మోర్ల రామకృష్ణ, యలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, ముప్పాళ్ళ సాంబశివరావు, యంపరాల సాంబశివరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలోని మోడల్ మార్కెట్లో చింతల్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

**- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు..

**అక్షరగళం,కుత్బుల్లాపూర్:** చింతల్ సర్కిల్ కార్యాలయం కోసం ఇబ్బంది పడుతున్న దృష్ట్యా జగద్గిరి గుట్టలోని మోడల్ మార్కెట్లో మొదటి అంతస్తు ఖాళీగా ఉన్నదని కావున దాంట్లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్ జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినటువంటి సర్కిల్ కార్యాలయాలకు కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం బాధాకర మని ప్రభుత్వం అధికారులు, ఉద్యోగు లకు కనీస సదుపాయాలు తీర్చకుండా అదరాబాదరగా జోన్లను, సర్కిళ్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. ఇప్పుడు అధికారులు సర్కిల్ కార్యాలయల ఏర్పాటు కోసం బాధపడుతున్నారని చింతల్ సర్కిల్ ను గాంధీనగర్లో ఏర్పాటు చేయడానికి స్థానికులు వ్యతిరేకిస్తున్నటువంటి సందర్భంగా జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ లోని మొదటి అంతస్తు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని కావున అధికారులు పరిశీలించి సర్కిల్ కార్యాలయాన్ని మోడల్ మార్కెట్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, సాయిలు, నరసింహారెడ్డి, చంద్రయ్య,సుంకిరెడ్డి, కృష్ణ, చేతన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు...

- **ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహణ**
- **పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలి**
- **మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి**



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి....

**అక్షరగళం,మేడ్చల్ బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి తన ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెండు సెషన్లలో మూడు స్పెల్స్లో జరుగుతాయని దీనికి గాను జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 64780 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1368 మంది.మొత్తం 66148 మంది పరీక్షలు రాస్తారని... అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్లో 67792 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1258 మొత్తం 69050 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి సంబంధించి మొత్తం 1,32,572 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2626 మంది మొత్తంగా 1,35,198 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియోట్ పరీక్షలకు గాను 151 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల నుండి జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని, ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, కళాశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**అక్షరళం,శేరిలింగంపల్లి:** బీఆర్ఎస్ పార్టీలో పలువురు నాయలకు చేరారు. కొండాపూర్ డివిజన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి అల్లాద్దీన్ పటేల్ గంగారాం సంగారెడ్డిల ఆధ్వర్యంలో కొండాపూర్ బీ బ్లాక్ లోని లావణ్య సంధ్య కమల లక్ష్మి షిరిన్ బేగం పావని పద్మ సరిత రూప సల్మాన్ దశరత్ చారీ షాబోద్దీన్ షబ్బీర్‌లు పార్టీ కండువా కప్పుకున్నారు. వారందరికి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని పార్టీ పటిష్టతకు మరింతగా కృషిచేయాలని అన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో మిద్దెల మల్లారెడ్డి

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం




# సంక్రాంతి పండుగకు 6431 ప్రత్యేక బస్సులు

## సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

**అక్షర గళం , హైదరాబాద్ :**

సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తెలిపారు. సంక్రాంతి పండుగకు 6431 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించిందన్నారు. ప్రధానంగా ఈ నెల 9, 10, 12, 13 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసిందన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోందన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుందన్నారు. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోందన్నారు. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుందన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుందన్నారు. అ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలన్నారు. 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను




సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుందన్నారు. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుందన్నారు. ఈ సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించిందన్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయన్నారు. ఈ నెల 9, 10, 12,13 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 18, 19 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయన్నారు. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందన్నారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ను www.tgsrtcbus.inని వెబ్సైట్లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని సూచించారు.

# పోలీస్ శాఖలో భారీ బదిలీలు..

## కొత్త జోన్లకు ఐపిఎస్ అధికారుల నియామకం

**అక్షరగళం, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం 20 మంది ఐ పి ఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ నగరం, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన జోన్లకు అధికారులను నియమిస్తూ జనరల్ అడ్మినిస్ట్రేషన్ (స్పెషల్-బీ) శాఖ బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మార్పులతో పోలీస్ పరిపాలన మరింత సమర్థవంతంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు.


### బదిలీ వివరాలు ఇలా?

ఉత్తర్వుల ప్రకారం, హైదరాబాద్ సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)గా విధులు నిర్వహిస్తున్న తఫ్సీర్ ఇక్బాల్ ను హైదరాబాద్ సౌత్ రేంజ్కు అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)గా బదిలీ చేశారు. అలాగే హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీడీ)గా ఉన్న ఎన్. శ్వేతను నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)గా నియమించారు. సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్గా పనిచేస్తున్న ఎస్.ఎం. విజయ్ కుమార్ ను హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్గా బదిలీ చేశారు.

### కొత్త జోన్లకు డిసిపిల నియామకం

మెద్చల్ జోన్ డీసీపీగా ఉన్న ఎన్. కోటి రెడ్డిను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీగా నియమించారు. మహేశ్వరం జోన్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న కే. నారాయణ రెడ్డిను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లోని మహేశ్వరం జోన్ డీసీపీగా కొనసాగిస్తూ కొత్త కమిషనరేట్కు బదిలీ చేశారు. హైదరాబాద్ సిటీ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీగా ఉన్న రక్షిత కె. మూర్తిను హైదరాబాద్ సిటీ కమిషనరేట్లో కొత్తగా ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ జోన్ డీసీపీగా నియమించారు. బాలానగర్ డీసీపీగా ఉన్న కే. సురేష్ కుమార్ ను మల్కాజిగిరి కమిషనరేట్లోని ఉప్పల్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న ఖరే కిరణ్ ప్రభాకర్ ను చార్మినార్ జోన్ డీసీపీగా నియమించారు. రాచకొండ కమిషనరేట్లోని ఎల్బీ నగర్ జోన్ డీసీపీగా ఉన్న డా. బి. అనురాధను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్బీ నగర్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. సైబరాబాద్ రాజేంద్రనగర్ జోన్ డీసీపీగా ఉన్న యోగేష్ గౌతమ్ ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లోని చేవెళ్ల జోన్ డీసీపీగా నియమించారు. మాధాపూర్ డీసీపీగా ఉన్న రితిరాజ్ ను సైబరాబాద్ కమిషనరేట్లో కొత్తగా ఏర్పాటు చేసిన కూకట్పల్లి జోన్ డీసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న చ. శ్రీనివాస్ ను సిరిలింగంపల్లి జోన్ డీసీపీగా నియమించారు.

హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న సాధన రష్మి




పెరుమాల్ను సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ కమిషనరేట్లో మల్కాజిగిరి డీసీపీగా ఉన్న చ. శ్రీధర్ ను మల్కాజిగిరి కమిషనరేట్లోని మల్కాజిగిరి జోన్ డీసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా ఉన్న కె. శిల్పవల్లిను ఖైరతాబాద్ జోన్ డీసీపీగా నియమించారు. టీజీ ట్రాన్స్కో ఎస్పీగా పనిచేస్తున్న ఎస్. శ్రీనివాస్ను హైదరాబాద్ సిటీ కమిషనరేట్లోని రాజేంద్రనగర్ జోన్ డీసీపీగా నియమించారు. హైదరాబాద్ సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న జి.చంద్ర మోహన్ను గోల్కొండ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. రాచకొండ కమిషనరేట్లో ఎస్ఓటీ డీసీపీగా పనిచేస్తున్న ఏ.రమణ రెడ్డిను జూబ్లీహిల్స్ జోన్ డీసీపీగా నియమించారు. షంషాబాద్ డీసీపీగా ఉన్న బి. రాజేష్ ను షంషాబాద్ జోన్ డీసీపీగా నియమించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న చ. సిరీషను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లోని షాద్నగర్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు.

ఈ బదిలీలు కొత్తగా ఏర్పాటు చేసిన జోన్లు, కమిషనరేట్లలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టినవిగా ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త నియామకాలతో లా అండ్ ఆర్డర్ పరిపాలన మరింత పటిష్టంగా అమలవుతుందని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.



గరంలో కైట్ ఫెస్టివల్కు పంతంగిల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పిల్లలు పెద్దలు, యువత అందరూ కైట్ ఫెస్టివల్కు సిద్ధమవుతున్నారు. బేగం బజార్లోని పతంగి షాపులన్ని కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి.

కొనుగోలు దారులతో రద్దిగా ఉన్న పతంగి విక్రయ దుకాణాలు....